www.kalamjyothi.com

కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

06 ఏప్రిల్ 2025





USM SERVICES PVT. LTD.
DRIVE BUSINESS EASILY

శ్రీరామనవమి శుభాకాంక్షలు

MD's Foreword
Raghupathi Uppula

10th ANNIVERSARY CELEBRATION

USM SERVICES PRIVATE LIMITED

www.kalamjyothi.com

కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

06 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్థాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 రంగి రంగ

86 మావోయిస్టుల లొంగుబాటు!

6లో

86 మంది

మల్టీ జోన్1 ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో లొంగుబాటు

లొంగిపోయిన వారికి రూ. 25 వేల చెక్కు అందజేత

ఇటీవల కాలంలో 203 మంది మావోయిస్టుల లొంగుబాటు

ప్రభుత్వ సహాయం అందుకోవాలని ఐజీ పిలుపు



బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కలంజ్యోతి, హైదరాబాద్ : స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ ను స్మరిస్తూ ప్రతి ఏటా ఏప్రిల్ 5న జరుపుకునే 'సమానత్వ దినోత్సవం'లో సామాజిక సాధికారత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాజీ రాజ్య సభ సభ్యులు హనుమంత రావు పాల్గొన్నారు. అంతకు ముందు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ తాటికొండ రాజయ్య, కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, కార్పొరేషన్ల చైర్మన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

కలంజ్యోతి 3
ఆదివారం 05.04.2025 General News

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : సంఘ సంస్కర్తగా, బడుగుల ఆశాజ్యోతిగా బాబూ జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని బీజేఎల్పీ నేత, ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి గాబాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధుడైన జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు రాజకీయవేత్త గా దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా సేవలందించారన్నారు. అలాగే అంటరాని వారికి సమానత్వం కల్పించుట కోసం అంకిత మైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, నాయకులు జమాల్, సత్యం చంద్రకాంత్, మల్లేష్, హిందూ వాహిని, భజరంగ్ దల్ సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో....

జగ్జీవన్ రామ్ 118 వ జయంతి పురస్కరించుకుని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ ఘనంగా నివాళులు అర్పించారు. సమసమాజం కోసం ఎంతో కృషి చేసిన ఆయన భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని కొనియాడారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

కలంజ్యోతి, భీమదేవరపల్లి : మండలంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి, భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహకమిటీ చైర్మన్ పచ్చనూరు కరుణాకర్, ముఖ్య అతిథులుగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు, మాజీ సర్పంచులు మాడుగుల కొమురయ్య, మంగ రామచంద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలుగూరి రాజు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ 5 నాటికి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్ మాట్లాడుతూ, నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, ఎదులాపురం తిరుపతి, డబ్బా శంకర్, మాచర్ల సదానందం, చాగంటి వెంకటేశ్వర్లు, ఎల్కపల్లి శ్రీనివాస్, సాతూరి నరేష్, రేణికుంట్ల భిక్షపతి, మాట్ల వెంకటస్వామి, గజ్జల సురేష్, మాడుగుల గోపి, ఎజ్రా, కండె రమేష్, మీస మహేష్, సంజీవ్, తిరుపతి, మండల సురేందర్, అంబాల చక్రపాణి, శనిగరం సదానందం, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం మార్గదర్శకం

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కలంజ్యోతి, జగిత్యాల : సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి చౌరస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ లత, అధికారులు, పుర ప్రముఖులు దళిత నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ లత మాట్లాడుతూ.. ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ మాజీ కమిషనర్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆందోల్‌లో ఘన నివాళి

కలంజ్యోతి, ఆందోల్ : మాజీ భారత ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి పురస్కరించుకొని శనివారం ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డీబీ నాగభూషణం, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, నాయకులు మొగులయ్య, లక్ష్మణ్ మాట్లాడుతూ బహుజన, దళిత వర్గాల అభివృద్ధి మార్గ నిర్దేశకులు బాబూ జగ్జీవన్ రామ్ అనీ, మొట్ట మొదటి దళిత నాయకుడు ఉప ప్రధాని అవ్వడం అయన దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులున్నారు. కార్యక్రమంలో సార శ్రీధర్, డాకుర్ శంకరయ్య, బిర్ల శంకర్, దాసరి దుర్గయ్య, పెండ గోపాల్, కుమార స్వామి, పక్రొద్దిన్, పహిం తదితరులు పాల్గొన్నారు.

4 కలంజ్యోతి
ఆదివారం 05.04.2025 General News

పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : పేదవాడి ఆకలి తీర్చి మేలురకం బియ్యం అందించేందుకు సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట లో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు లబ్ధిదారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు రూ.500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని ఆయన్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి రూ.2,700 కోట్ల భారాన్ని భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ధర్మాజీ గారి రాజేందర్, మాజీ ఎంపిపి కొరిపెల్లి రామేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

జై బాపూ.. జై భీమ్.. జై సంవిధాన్ యాత్ర

పాల్గొన్న కుడా చైర్మన్ ఇనుకాల వెంకట్రాంరెడ్డి

కలంజ్యోతి, భీమదేవరపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ ముందుకెళ్లాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరాంరెడ్డి పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'జై బాపు, జై భీమ్, జైసంవిధాన్' కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ర్యాలీ నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, రాజ్యాంగాన్ని అణగదొక్కాలని బీజేపీ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఈ ర్యాలీని చేపట్టిందన్నారు. మండలంలోని గొల్లపల్లి, వీరభద్ర నగర్, ముస్తాఫాపూర్ గ్రామాల్లో శనివారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మండల ఇన్చార్జ్ కొలిపాక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొండగట్టులో చిన్న జయంతికి ఏర్పాట్లు పూర్తి

ఈఓ శ్రీకాంత్‌రావు

కలంజ్యోతి, మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించనున్న హనుమాన్ చిన్న జయంతికి ఏరాట్లు పూర్తి చేసినట్లు ఈఓ శ్రీకాంత్ రావు తెలిపారు. మంగళవారం వేకువ జామున నుంచే అధికసంఖ్యలో దీక్ష స్వాములు స్వామివారిని దర్శించుకోనున్నారు. స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు తరలివ చ్చే దీక్షా స్వాములకు, సాధారణ స్వాములకు విక్రయంచేందుకు లడ్డులు సిద్ధం చేస్తున్నారు. శనివారం 42 వేల లడ్డులు తయారు ఫ్యాకింగ్ చేపట్టారు. ఉత్సవాల వరకు సుమారు 5 లక్షల లడ్డులు తయారు చేసి విక్రయంచేందుకు ఏర్పా ట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. సుమా రు 40 మంది శ్రీలలిత సేవా ట్రస్ట్ సభ్యులు లడ్డు తయారీలో, ప్యాకింగ్ చేస్తున్న సేవలు అంది స్తున్నారు. దిగువ కొండగట్టు స్టేజి వద్ద స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. ఇప్పటినుంచే దీక్ష స్వాములు కాలినడకన కొండగట్టు చేరుకొని స్వామివారిని దర్శించుకుంటున్నారు.

వీణవంకలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కలంజ్యోతి, వీణవంక : మండల పరిధిలోని బేతిగల్, కోర్కల్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు దేశ సమగ్రతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. మండల మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, చిన్నాల ఐలయ్య, పంజాల సతీష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్, నల్లగోని సతీష్, ఎండీ రషీద్ పాషా, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి, నాయకులు జీడి తిరుపతి, అందె కుమార్, మాజీ ఉప సర్పంచుల ఫోరం మండల అధినేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కలంజ్యోతి 5
ఆదివారం 05.04.2025 General News

బహుజన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

కలెక్టర్ కుమార్ దీపక్

కలంజ్యోతి, మంచిర్యాల : బహుజన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ : సూరారం డాక్టర్ జగ్జీవన్‌రామ్ భవన్‌లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్, అధ్యక్షుడు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాల్గొన్నారు.

సారంగాపూర్ కస్తూర్బాలో బాబూ జగ్జీవన్ జయంతి

కలంజ్యోతి, జగిత్యాల : సారంగాపూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూదూరి శోభన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై దత్తాత్రి హాజరయ్యారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మీరాజ్యం. పాఠశాల ఉపాధ్యాయులు సునీత, గంగ, కానిస్టేబుల్ గొల్ల రవి, తిరుపతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం..

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి

కలంజ్యోతి, జగిత్యాల : ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆయన సేవలను జ్యోతి స్మరించుకొన్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని గుర్తు చేశారు.

మహిళలకు బాసట స్వధార్ గృహ

కలంజ్యోతి, నిర్మల్ : ఒంటరి మహిళలు, బాధిత మహిళలకు శక్తి సదన్ స్వధార్ గృహ బాసటగా నిలుస్తుందని సంస్థ సూపరింటెండెంట్ జ్యోత్స్న అన్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ నియోజక వర్గంలో, ఎడ్బిడ్ లో మహిళలకు సంస్థ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను కలిసి తమ కార్యకలాపాలను వివరించారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో
భాగస్వాములు కావాలి
డాక్టర్ రామకృష్ణ శర్మ గురుస్వామి
విరాళాలకు దాతలు ముందుకు రావాలి

కలంజ్యోతి, భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ లో విశ్వేశ్వర సహిత ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప ఆలయ నిర్మాణంలో భాగంగా యంత్ర పూజ దాతలు అప్పని వెంకన్న రాజమణి అందజేసిన యంత్రాలకు వేద పండితులు డాక్టర్ రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపన యంత్ర పూజలో భాగంగా, ముందుగా యంత్రాలకు ప్రత్యేక పూజలు చేస్తారని, ఆ తరువాత విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట వంటి కార్యక్రమాలు నిర్వహించి, ఆ తరువాత విగ్రహ, ప్రాణ ప్రతిష్ట వంటి కార్యక్రమాలు నిర్వహించి, అన్నదానం, పడిపూజ, భజన వంటి కార్యక్రమాలు చేస్తారని రామకృష్ణ గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ మొదటి వారంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందన్నారు. దాతలు ఎక్కువ సంఖ్యలో సహకరించి ఆలయ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో భగవత్ సింగ్ గురుస్వామి, కాశిరెడ్డి ఆదిరెడ్డి స్వామి, భూపతి విజయ్ కుమార్, బొల్లంపల్లి రమేష్, నగేష్, ఎర్రోజు రమేష్ చారి పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్ హెచ్చరించినా లెక్కే లేదు

కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి 2 రోజులు గడవక ముందే గాజులరామారం డివిజన్ లోని సర్వే నెంబర్ 325లో పట్టపగలే కబ్జాదారులు నిర్మాణాలు చేయిస్తున్నారు. ఇంత భయం లేకుండా నిర్మాణాలు చేయడానికి గల కారణం అధికారులు, కబ్జాదారులను అరెస్టు చేసి జైలుకు పంపకుండా ఉండడమేనని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. కబ్జాదారులకు నాయకులు, అధికారులకు మద్దతు ఉండడంతోనే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తుతు మంత్రాంగ చర్యలు తీసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో వచ్చే వారం ఈ అధికారుల పైన కలెక్టర్, హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని ఉమా మహేష్ వెల్లడించారు.

జ్వాలాముఖీ క్షేత్రం దర్శించుకున్న మాజీ చైర్ పర్సన్

కలంజ్యోతి, జగిత్యాల : హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రా జిల్లాలో ఉన్న జ్వాలాముఖి ఆలయం అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటిగా పిలవబడుతున్న జ్వాలాముఖీ క్షేత్రంను జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సతీమణి రాధిక, దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

86 మంది మావోయిస్టుల లొంగుబాటు!

కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన 86 మంది సభ్యులు లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను తెలంగాణ మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ చేయుత' కార్యక్రమానికి ఆకర్షితులైన ఎంతోమంది మావోయిస్టులు స్వచ్ఛందంగా వచ్చి లొంగిపోతున్నారని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందిన 86 మంది..

హింసాత్మకమైన నక్సలిజాన్ని విడిచిపెట్టి స్వేచ్ఛయుత జీవితాన్ని గడిపేందుకు ఛత్తీస్‌గఢ్ క్యాడర్‌కు చెందిన 86 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయినట్లు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. లొంగిపోయిన వారిలో 85 మంది బీజాపూర్ జిల్లాకు చెందిన వారు కాగా, ఒకరు సుకుమా జిల్లాకు చెందినవారు ఉన్నట్లు చెప్పారు. కాగా భద్రాద్రి జిల్లా పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయిన వారిలో ఒక ఏరియా కమిటీ మెంబర్, ముగ్గురు పార్టీ సభ్యులు, 27 మంది మిలీషియా సభ్యులు, 8 మంది కమిటీ సభ్యులు, 20 మంది డీఏకేఎంఎస్ కేఎంఎస్ సభ్యులు, 13 మంది చైతన్య నాట్య మండలి సభ్యులు, 9 మంది గ్రామ రక్షక దళం సభ్యులు ఉండగా.. ములుగు జిల్లా పోలీసుల ఎదుట ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, ఒక పార్టీ సభ్యుడు, ఒక మిలీషియా కమాండర్ ఉన్నట్లు ఐజీ తెలిపారు. వీరంతా మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలపై అసంతృప్తి కలగడంతో రాష్ట్ర ప్రభుత్వం పునరావాస పథకం కింద అందిస్తున్న ప్రతిఫలాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా లొంగిపోతున్నారని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు.

ఏడాదిలో 224 మంది జనజీవన స్రవంతిలోకి..

ఏడాదిలో జిల్లాలో వివిధ స్థాయిల్లో పనిచేసిన 224 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు జనజీవన స్రవంతిలో కలిసినట్లు ఐజీ స్పష్టం చేశారు. ఇప్పటికే వీరందరికీ ప్రభుత్వ ప్రయోజనాలను అందించినట్లు చెప్పారు. లొంగిపోవాలనుకునే మావోయిస్టులు నేరుగా లేదా బంధువులు, స్నేహితుల ద్వారా ముందుకు రావచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు, ములుగు ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ, ప్రొబేషనరీ ఐపీఎస్ కొట్టె రుత్విక్ సాయి, సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్లు కమల్ వీర్, ప్రీత, 81వ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్షు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు

మూడు రోజుల్లో కేసు ఛేదించిన పోలీసులు

కలంజ్యోతి, ఆందోల్ : జల్సాలకు, దొంగతనాలకు అలవాటు పడిన మిన్పూర్ గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు ఓ మహిళ పట్ల కన్నేసి దొంగతనానికి పాల్పడిన ఘటనలో పోలీసులకు ఎట్టకేలకు చిక్కుముడి విప్పారు. దాంతో ఆ యువకుడు కటకటాల పాలయ్యాడు. శనివారం సీఐ అనిల్ కుమార్ తన కార్యాలయంలో మీడియాకు వివరాలను వెల్లడించారు. పుల్కల్ మండలం గొంగులూరు తండాకికి చెందిన వివాహిత మహిళపై కన్నేసిన దుండగుడు గతంలో ఒకసారి ఆమెకు ఎవరూ లేరని ఆమెతో దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన రంజాన్ రోజు ఆమెకు అడ్డకూలి పని కల్పిస్తానని నమ్మబలికి వెంట తీసుకెళ్లాడు. పథకం ప్రకారమే ఆంజనేయులు మార్గమధ్యలో కత్తిని దాచి ఉంచాడు. ఆ ప్రదేశం రాగానే వాహనం ఆపి ఒక్కసారిగా కత్తితో ఆమెపై ఆభరణాల కోసం బెదిరింపులకు దిగాడు. ఈ క్రమంలో ఆమె ఒంటిపై ఉన్న అన్ని నగలను అతడి చేతిలో పెట్టింది. ఇక తనను విడిచి పెట్టుమని భయంతో అడగగా అతడు కత్తితో ఆమెపై దాడి చేసేందుకు ప్రయత్నించగా అక్కడినుంచి ఆమె పరుగులు తీస్తూ ఎట్టకేలకు ఆంజనేయులు చేతిలో నుంచి తప్పించుకుంది. కానీ ఆమె చేతికి తీవ్ర గాయమై ప్రాణాలతో బయటపడింది. ఈ విషయంపై కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ కేసును మూడు రోజుల్లో చేదించి నిందితుడిని పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జోగిపేట సీఐ అనిల్ తెలిపారు.

Cinema
కలంజ్యోతి
ఆదివారం 05.04.2025

టాలీవుడ్ లో కొత్తగా లేడీ విలన్

సీనియర్ హీరోయిన్ టబు గురించి తెలియని వారు ఉండరు. 53 సంవత్సరాలు దాటినా కూడా.. టాలీవుడ్ అలాగే బాలీవుడ్ ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేస్తున్నారు హీరోయిన్ టబు. హైదరాబాద్ నగరంలో పుట్టి పెరిగిన ఈ అందాల తార.. ముంబాయిలోనే సెటిల్ అయింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో కంటే బాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేస్తోంది ఈ బ్యూటీ. అప్పట్లో... అక్కినేని నాగార్జున సరసన వరుస సినిమాలు చేసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత బాలీవుడ్ లోనే సెటిల్ అయింది. చాలా రోజుల తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఏ-ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ... అలా వైకుంఠపురం సినిమాలో తల్లి పాత్రలో కనిపించింది. ఈ సినిమా బంపర్ హిట్ కావడంతో... ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. అయితే టబు వయసు 53 సంవత్సరాలు దాటినా కూడా... తెలుగులో అవకాశాలు ఇచ్చేందుకు దర్శక నిర్మాతలు ముందుకు వస్తున్నారు. ఈ తరుణంలోనే.. టబుకు పూరి జగన్నాథ్ ఆఫర్ ఇచ్చారట. తన నెక్స్ట్ సినిమాలో లేడీ విలన్ పాత్ర కోసం హీరోయిన్ టబు ను అడిగినట్లు వార్తలు వస్తున్నాయి. పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్ లో ఓ ఊర మాస్ సినిమా రాబోతుంది. అయితే ఇందులో.. టబుకు ఒక కీలక పాత్ర ఇవ్వబోతున్నారట. అయితే ఈ పాత్రలో నెగిటివ్ షేడ్స్ ఉంటాయని తెలుస్తోంది.ఇక ఈ విలన్ పాత్రకు టబు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెబుతున్నారు. ఈ విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మే నెలలో ఈ మూవీ షూటింగ్ కూడా ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.